జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 17 జూన్ 2026 పేజీలు : 14


2 లో..

## పాల సెంటర్ చైర్మన్‌గా నరేందర్ రెడ్డి



### శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి
## బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం..

బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

2 లో..

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి..

శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

### కేజీబీవీలో మరమ్మతు పనులు
## వేగవంతం చేయాలి

**హుస్నాబాద్ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**భువనగిరి, జూన్ 16 (ప్రజాజ్యోతి న్యూస్):**

హుస్నేనాబాద్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించి, పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు, విద్యార్థినుల హాజరు వివరాలను తెలుసుకున్న ఆయన, విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని





సూచించారు.స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసి బియ్యం, పప్పులు, కూరగాయల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వంట నూనె ప్యాకెట్ల గడువు తేదీలను పరిశీలించి, కాలపరిమితి ముగిసిన వస్తువులను వినియోగించరాదని స్పష్టం చేశారు.పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### 15 రోజుల్లో ఆరోగ్య సంస్థల నమోదు
## ప్రక్రియ పూర్తి చేయాలి

భువనగిరి జిల్లాలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) కింద ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య సంస్థలు, ఆరోగ్య సిబ్బంది నమోదును 15 రోజుల్లోగా 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు.


2

## కోదండరామపురంలో విషాదం.. ఒకే రోజు ఇద్దరి మృతి

మండలంలోని కోదండరామపురం గ్రామంలో మంగళవారం రెండు విషాదకర ఘటనలు చోటు చేసుకుని గ్రామాన్ని శోకసంద్రంలో ముంచాయి. గ్రామ మాజీ సర్పంచ్ వెన్న రవీందర్ రెడ్డి కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతుండగా మంగళ వారం మిర్యాలగూడలో మృతి చెందారు. ఆయనకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.అదే గ్రామానికి చెందిన బత్తిని శేఖర్ గౌడ్ అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు.ఇటీవల గుండె సంబంధిత చికిత్స పొందిన శేఖర్, మంగళవారం ఆస్పత్రిలో చెకప్ అనంతరం ఒక్కసారిగా కుప్ప కూలి ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వార్త 2లో

# పాల సెంటర్ చైర్మన్‌గా నరేందర్ రెడ్డి

**ఆలేరు జూన్ 16 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట పాల




ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం 24 వ సారి చైర్మన్ గా బత్తుల నరేందర్ రెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు డైరెక్టర్లుగా మహేందర్, యాకయ్య ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కోసం నిరంతరం కృషి చేస్తూ పాల ఉత్పత్తిదారులకు ఎల్లవేళలా ముందుంటున్నానన్నారు. మండలంలో శారాజిపేట సెంటర్లో మాత్రమే పాల బిల్లులు పెండింగ్ లేవన్నారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధు, ఉప సర్పంచ్ శ్రీధర్, నాయకులు నాగరాజు, బాలరాజు, నాగరాజు, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం..

## బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి..

## శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.



**కనగల్ జూన్ 16, (ప్రజా జ్యోతి ):**

నల్గొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 23,నుండి 25 వరకు నిర్వహించనున్న అమ్మవారి కల్యాణ మహోత్సవానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో మంత్రిని కలిసిన ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సానుకూలంగా స్పందించారు. మంత్రి మాట్లాడుతూ.. శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు, జాతర ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కే.భాస్కర్ ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, ఆలయ అర్చకులు ధర్మకర్తలు మరియు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజుల్లో ఆరోగ్య సంస్థల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి

## వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**భువనగిరి, జూన్ 16 (ప్రజాజ్యోతి న్యూస్):**

భువనగిరి జిల్లాలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) కింద ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య సంస్థలు, ఆరోగ్య సిబ్బంది నమోదును 15 రోజుల్లోగా 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ (హెచ్ఎఫ్ఆర్), హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ (హెచ్‌పీఆర్)లో నమోదును వేగవంతం చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా భువనగిరి, చౌటుప్పల్ పట్టణాల్లోని ప్రైవేట్ ఆరోగ్య సంస్థల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళల్లో రక్తహీనత నివారణకు చేపట్టనున్న 'అనీమియా ట్రాకింగ్ ఫర్ ఉమెన్' కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, గ్రామ స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి విస్తృత స్థాయిలో పరీక్షలు చేపట్టాలని సూచించారు. ఆగస్టు రెండో వారంలో జిల్లాకు రానున్న ఎన్‌క్యూఏఎస్ రాష్ట్ర బృందం సందర్శనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో నాణ్యత ప్రమాణాలను మెరుగుపర్చాలని ఆదేశించారు. గర్భిణుల నమోదు, ప్రసవాల సంఖ్య పెంపు, క్షయవ్యాధి గుర్తింపు, ఎన్‌సీడీ స్క్రీనింగ్, ఆర్‌బీఎస్‌కే కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు

# కోదండరామపురంలో విషాదం.. ఒకే రోజు ఇద్దరి మృతి

## - క్యాన్సర్‌తో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి కన్నుమూత

## - గుండెపోటుతో యువకుడు శేఖర్ గౌడ్ మృతి



**గరిడేపల్లి,జూన్ 16 (ప్రజా జ్యోతి):**

మండలంలోని కోదండరామపురం గ్రామంలో మంగళవారం రెండు విషాదకర ఘటనలు చోటు చేసుకుని గ్రామాన్ని శోకసంద్రంలో ముంచాయి. గ్రామ మాజీ సర్పంచ్ వెన్న రవీందర్ రెడ్డి కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతుండగా మంగళ వారం మిర్యాలగూడలో మృతి చెందారు. ఆయనకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదే గ్రామానికి చెందిన బత్తిని శేఖర్ గౌడ్ అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఇటీవల గుండె సంబంధిత చికిత్స పొందిన శేఖర్, మంగళవారం ఆస్పత్రిలో చెకప్ అనంతరం ఒక్కసారిగా కుప్ప కూలి ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శేఖర్‌కు ఇంకా వివాహం కాలేదు. కొద్ది గంటల వ్యవధిలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో కోదండ రామపురంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# హైదరాబాద్ ఇందిరా పార్కులో టి యుఈ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి



నార్కట్ పల్లి, జూన్ 16 ( ప్రజా జ్యోతి):

ఉద్యమకారుల సమస్యలపై ఈనెల 18వ తారీఖున హైదరాబాదులోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అంతటి రవి , జిల్లా అధ్యక్షుడు బుద్ధుడు కోరారు.పట్టణంలో మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటు కోసం నిరంతరం కష్టపడి పోలీస్ లాఠీలకు దెబ్బలు తిని జీవితాలను పనంగా పెట్టి కుటుంబాలను వదిలేసి జైల్లోకి పోయి తెలంగాణను సాధించిన తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వం మా న్యాయమయిన కోరికలు తీర్చాలని ఈ నెల 18వ తారీఖున హైదరాబాద్ లో జరగబోయే సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు జోగు అశోక్, మండల అధ్యక్షుడు కొత్తపేట స్వామి , ముంత వెంకన్న,హమ్మద్ పటేల్, నాగరాజు,పంజాల రాజు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేకుండా స్కూల్ బస్సులు నడిపితే కేసులు నమోదు చేస్తాం..!

- ఎం వి ఐ వీరేంద్ర నాయక్

మిర్యాలగూడ, జూన్ 16, ( ప్రజాజ్యోతి ):

ఫిట్నెస్ లేకుండా స్కూల్ బస్సులు నడిపితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్( ఎం వి ఐ ) బి. వీరేంద్రనాయక్ హెచ్చరించారు. మంగళవారం స్థానికంగా విలేఖరులతోమాట్లాడుతూ పట్టణంలోని హనుమాన్ పేట ప్లై ఓవర్ వద్ద ఒక ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుపై కేసు నమోదు చేశామన్నారు. మిర్యాలగూడ రవాణా డివిజన్ పరిధిలో సుమారు 335 స్కూల్ బస్సులున్నట్టు గుర్తించామని వాటిలో ఇప్పటివరకు 258 బస్సులను పరిశీలించి ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చామని ఆయన తెలిపారు. స్కూల్ యాజమాన్యం బస్సులకు ఫిట్నెస్ లేకుండా విద్యార్థులను తీసుకుని తిరిగితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. మిగిలి ఉన్న 77స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకుని సురక్షితంగావిద్యార్థులను చేర్చాలని కోరారు. అదేవిదంగా బస్సులలో సామర్థ్యనికి మించి విద్యార్థులను ఓవర్ లోడ్ గా ఎక్కించ వద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ఎ ఎం వి ఐ అలీ, సిబ్బంది ఉన్నారు.



# నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## కొత్త మోటర్ ప్రారంభించిన చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్

ఆలేరు, జూన్ 16 ప్రజా జ్యోతి

11వ వార్డులో గత కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యకు మున్సిపల్ పాలకవర్గం శాశ్వత పరిష్కారం చూపింది. వార్డులో నీటి కొరత తీవ్రంగా ఉందని 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి నవజీవన్ బీడీ కంపెనీ ఎదురుగా ఉన్న ఖాళీ బోర్ వద్ద కొత్త మోటర్ ఏర్పాటు చేయించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ కొత్త మోటర్‌ను ప్రారంభించారు. దీంతో వార్డులో తాగునీటి సరఫరా మెరుగుపడడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వేసవి కాలంలో నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ చర్య ఉపశమనాన్ని కలిగించిందని వార్డు వాసులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ జూకంటి సంపత్, మాజీ కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, జూకంటి రమేష్, మున్సిపల్ సిబ్బంది రాజు, సురేందర్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. కొత్త మోటర్ ఏర్పాటు ద్వారా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ప్రజలు అభిప్రాయపడ్డారు.





# అసాంఘిక కార్యక్రమాల కట్టడికి 'ఆపరేషన్ చెబుత్రా '

## అర్ధరాత్రి పట్టణాన్ని జల్లెడ పట్టిన పోలీసులు

## 10 ద్విచక్ర వాహనాలు స్వాదీనం

## పోలీసుల అదుపులో అనుమానాస్పదంగా తిరుగుతున్న 78 మంది

## నిబంధనలు ఉల్లంఘించిన దాబా నిర్వాహకులపై కేసులు

మిర్యాలగూడ, జూన్ 16,( ప్రజాజ్యోతి ):

నల్గొండ జిల్లాలో అసాంఘికకార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా



పోలీస్ శాఖ యాక్షన్ ప్లాన్ షురూ చేసింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి పోలీసులు ఆపరేషన్ చెబుత్రా పేరుతో మెరుపు తనిఖీలునిర్వహించారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం స్టేట్ హైవే,టూ టౌన్ పరిధిలోని ధాబాలు, లాడ్జీలు, హోటళ్లు, రాత్రి వేళల్లో యువకులు గుమిగూడే జంక్షన్లపై పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, అనుమానాస్పదంగా తిరుగుతున్న 78 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరందరికీ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చి, తల్లిదండ్రులను పిలిపించి గట్టిగా హెచ్చరించారు. అలాగే, అర్ధరాత్రి నిబంధనలు ఉల్లంఘించి నడిపిస్తున్న ఆరుగురు



ధాబా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. తెల్లవార్లు నడుస్తున్న దాబా హోటళ్ల కారణంగా మద్యం మత్తులో పెద్ద ఎత్తున యువకులు పోగు కావటం, ఘర్షణలకు దిగటం వంటి కార్యక్రమాలు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయి. గతంలోనే దాబా హోటల్ యజమానులకు పోలీసులు హెచ్చరికలు జారీ చేయడంతో కొంతకాలం 12 గంటలకే అన్ని మూసివేసినప్పటికీ, ఇటీవల కాలంలో తిరిగి పాత పద్ధతిలోనే తెల్లవారులు నిర్వహిస్తుండటంతో పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీకే రాజశేఖర్ రాజు మాట్లాడుతూ మిర్యాలగూడలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప అర్ధరాత్రి పూట వీధుల్లో తిరుగొద్దని కోరారు. మద్యం గంజాయి వంటి వాటికి బానిసలు కాకుండా యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు జై సోమ నరసయ్య , ఎం. నాగభూషణరావు, పి నాగ దుర్గాప్రసాద్, నలుగురు ఎస్‌ఐలతో పాటు 30 మందికి పైగా లా అండ్ ఆర్డర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ ఎంపిటిసి ఎండి రెహాన్

**రామన్నపేట జూన్ 16 ( ప్రజా జ్యోతి)**

:రైతుల పేరుతో రాజకీయాలు చేయడం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపిటిసి ఎండి రేహాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల సమస్యలపై అసత్య ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూడటం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం ధాన్యం కొనుగోళ్లను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తూ ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు అయ్యే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయన్నారు. రామన్నపేట మండలంలో పంట దిగుబడి ఎక్కువగా రావడం మండలానికి మూడు రైస్ మిల్లు ఉండడం మూలంగా లారీల కొరత, మిల్లులో అన్లోడింగ్ సమస్య ఉండటం వల్ల తక్షణమే స్పందించి నల్గొండ జిల్లాలోని107 మిల్లులతో మాట్లాడి కొనుగోళ్ళను వేగవంతం చేయడం జరిగింది. రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యమును కొనుగోలు చేయడం జరుగుతుంది. ఇది తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచార పోస్టులను నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు హాస్యనటుడు బ్రహ్మానందం నటన లాగా చూస్తున్నారన్నారు. ప్రభుత్వ విప్ , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశముకు వచ్చిన మెజార్టీ ఓట్లు కూడా నీకు రాలేదు. ప్రజలు నిన్ను చీదరించిన తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు సోషల్ మీడియాలో ఆడుతున్న నాటకాలను సహించరన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించిన నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పై చేస్తున్న విమర్శలను భాషను మార్చుకోకపోతే నకిరేకల్ ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ విప్ గా, ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహిస్తూ వ్యవసాయం పై మక్కువతో



నేటికీ స్వయంగా వ్యవసాయ పనులు చేసుకుంటూ రైతుల కష్టాన్ని తెలిసిన వీరేశంపై రాజకీయ విమర్శలు చేయడం, నిందలు మోపడం హాస్యస్పదం అన్నారు. ఈ సమావేశంలో డిసిసి కార్యదర్శి అబ్రహం కుమార్, పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్, మాజీ పిసిసి కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, మాజీ డిసిసిబి డైరెక్టర్ జెల్లా వెంకటేశం, ఎండి నాసర్, ఎండి అక్రమ్, కొమ్ము శేఖర్, గొరిగి శేఖర్, మోటే మహేష్, ఏటేలి పరమేష్, నోముల ప్రవీణ్, జువ్వాల శ్రీకాంత్, మహమ్మద్ రిజ్వాన్,మేడి ధ్రువ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు విత్తడం లో రైతులు మెలకువలు పాటించాలి - ఏ ఓ ఋష్యేంద్రమణి

**మిర్యాలగూడ, జూన్ 16,( ప్రజాజ్యోతి ):**



ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు విత్తనాలు విత్తే ముందు మెళకువలు పాటించాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణి ఎం. ఋష్యేంద్రమణి అన్నారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ విత్తే ముందు క్రిములు సోకకుండా విత్తనాలను శుద్ధి చేయాలన్నారు. నేలలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు విత్తాలని,విత్తనాల పరిమాణాలను బట్టి సాధారణంగా 2నుండి 5సెంటి మీటర్ లోతుగా విత్తాలన్నారు . 5 సెంటి మీటర్ల కంటే లోతుగా విత్తితే మొలకత్తిన అనంతరం నేలపైకి రావడానికి ఇబ్బందు లుంటాయన్నారు. 2 సెంటి మీటర్ల తక్కువ లోతులో విత్తితే మొలకత్తడానికి అవసరమైన తేమ అందక మొలక శాతం తగ్గే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల విత్తనాలను సరైన లోతులో తగిన తేమ ఉన్న నేలల్లో జాగ్రత్తగా విత్తితే మంచి మొలకలు వచ్చి మంచి ఫలితాలువస్తాయన్నారు. ఇలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారులను సంప్రదించి సలహాలు సూచనలు పాటించాలన్నారు.

# సి జె పి వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి హేయమైన చర్య

**మిర్యాలగూడ, జూన్ 16, ( ప్రజాజ్యోతి ):**

నిరుద్యోగ యువత పక్షాన పోరాడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే పై రాజస్థాన్లోని జైపూర్ లో దాడి చేయడం హేయమైన చర్యని ప్రజా సంఘాలు ముక్తకంఠంతో ఖండించాయి. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ముప్వరామారావు మాట్లాడుతూ కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకులు అభిజిత్ చేస్తున్న ఉద్యమం నిరుద్యోగ యువత కోసమేనని,ఎంతోమంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు ప్రిపేర్ అవుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టినట్లుగా వ్యవహరిస్తుందని ఇటీవల నీట్ పరీక్ష లీకై అనేక మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైందన్నారు.లీ కులకు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వకుండా విద్యార్థుల పక్షాన పోరాడుతున్న అభిజిత్ దీప్కేపై దాడి చేయడము నిరుద్యోగ యువతనుఅవమానించినట్లేనని అన్నారు. విద్యావంతుల వేదిక నాయకుడు హరికృష్ణ మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విద్యార్థులు అడిగే ప్రశ్న అన్నిటికి సమాధానాలు చెప్పాలని లేనిపక్షంలో తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకుడు బీసం రామయ్య మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే ప్రతి పల్లెలో ప్రతి పట్టణాలలో ఉద్యమం మరింత తీవ్రమవుతుందని కేంద్ర ప్రభుత్వాన్నిహెచ్చరించారు. లెక్చరస్ ఫోరం నాయకుడు సి హెచ్ యాదయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలను అనుచివేసే ప్రయత్నం కాకుండా విద్యార్థుల సమస్యలనుపరిష్కరించే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉండాలి తప్ప దాడి చేయడం ప్రజాస్వామ్యంలో సరైంది కాదని అన్నారు. ఈ సమావేశంలో జన వేదిక రాష్ట్ర నాయకులు జే కొండల్ రెడ్డి, కందుకూరి సుదర్శన్, విద్యావంతుల వేదిక నాయకులు డేగల వీటి, నారాయణ రెడ్డి, మౌసమ్ హుస్సేన్, సాగర్, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన లింగయ్య యాదవ్‌కు నివాళులు

**నార్కట్ పల్లి, జూన్ 16 ( ప్రజా జ్యోతి ):**

ఏపీ.లింగోటం గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు పల్లగొర్ల లింగయ్య యాదవ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య మృతుడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి తన అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



వార్డు సభ్యుడు కూకుట్ల శ్రీకాంత్, మిట్టే వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని లింగయ్య యాదవ్‌కు ఘన నివాళులర్పించారు. గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## బారసాల కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు



**పెన్ పహాడ్ జూన్ 16(ప్రజా జ్యోతి:**

పెన్ పహాడ్ మండల పరిధిలోనిచీదేళ్ల గ్రామంలో పందుల నాగరాజు గౌడ్ శ్రీజ దంపతుల కుమారుడి బారసాల కార్యక్రమంలో బి ఆర్ స్ పార్టీ జిల్లా నాయకులు, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కీర్తి యలమచయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కొండమీది వెంకన్న,బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సొంటి శ్రీను గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు మునగలేటి వెంకటేష్,బాల నాగరాజు, కొండమీది వెంకన్న, జెక్కి రాంబాబు బచ్చలకూరి రాంబాబు, కొండమీది ప్రశాంత్, పొదిల వెంకన్న, గుడిపూడి శ్రీనివాస్, కీర్తి సతీష్, బెల్లంకొండ గౌతమ్, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించారు.

## పెద్ద చెరువు సమీపంలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం

**నార్కట్ పల్లి, జూన్ 16 ( ప్రజా జ్యోతి):**

పట్టణంలోని పెద్ద చెరువు సమీపంలో చేపట్టనున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా కట్ట మైసమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను కూలీలకు వివరించారు. సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పెద్ద చెరువు పరిరక్షణ, పర్యావరణ సంరక్షణతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. చెరువు పరిసరాల అభివృద్ధి ద్వారా గ్రామానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# 12 ఏండ్ల బీజేపీ పాలన కార్పొరేట్లకు పండగ, సామాన్య ప్రజలకు దండగ

## కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**ఆలేరు జూన్ 16 ప్రజా జ్యోతి**

12 ఏళ్ల బీజేపీ పాలనలో కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రుణమాఫీ, పన్నుల మినహాయింపులు ఇచ్చి వారికి రోజు పండుగ చేశారని, కానీ సామాన్య ప్రజలపై జీఎస్టీ పరోక్ష పన్నుల రూపంలో నేటికి 24 లక్షల కోట్ల భారం మోపడంతో వారి బతుకులు దండగ చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం గారు ధ్వజమెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో “12 ఏండ్ల బిజెపి పాలన - పరిశీలన అనే అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్ కి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని జనరల్ ఖాతా తీయమని మోసం చేశాడని,నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేశారని, కరోనా సమయంలో సరైన ప్రణాళికలు లేక ఐదు లక్షల మంది చనిపోవడానికి,ప్రజల కష్టాలకు ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆరోపించారు.?అంతేకాకుండా, కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కుల పోరాటం కోసం కార్మిక సంఘాల ఏర్పాటును ప్రశ్నార్థకం చేస్తూ కార్మికుల హక్కులను కాల రాశాడని, రైతుల నడ్డి విరిచేలా వ్యవసాయ వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురావడం ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పరాకాష్ట అని విమర్శించారు.?నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతూ, నీట్,యూజీసీ-నెట్ తో సహా దేశంలో వివిధ పరీక్షల ప్రశ్నాపత్రాలు పదే పదే లీకవుతుండటం ఈ ప్రభుత్వ వైఫల్యానికి కారణమని చెప్పారు. ?మణిపూర్లో మహిళలని నగ్నంగా ఊరేగించిన ఘటనలో ప్రధాని మోదీ గారు నోరు మెదపకపోవడం అత్యంత దారుణమని, ఇది దేశానికి అవమానకరం అని ఆక్షేపించారు.బిజెపి విధానాలు ప్రశ్నించే వాళ్ళని దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారని ప్రజల ఆరపలవాట్ల పైన దాడి చేసి చంపారని ప్రశ్నించిన వారిని గౌరీ లంకేష్ కాల్ బుర్గి అరవింద్ పాఠశాల ఎలాంటి వారిని అంతమందించారని బిజెపి 12 ఏళ్ల పాలనలో దేశంలో ఉన్న 55 లక్షల కోట్ల అప్పు 200 లక్షల కోట్లకు చేరిందని దేశ అప్పు పెరిగింది తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు అంతేకాకుండా 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు 400 రూపాయలు నా గ్యాస్ బండ ధర ఈరోజు వెయ్యి రూపాయలు దాటిందని 60 రూపాయలు ఉన్న పెట్రోలు ధర 115 రూపాయలు దాటించడంలో కార్పొరేట్ కంపెనీల జేబులు నింపడంలో బిజెపి నాయకత్వం పోటీ పడుతుందని అన్నారు ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన ఇన్సూరెన్స్ కంపెనీగా పేరుపొందిన ఎల్ఐసి ని ప్రైవేట్ పరం చేయడం రైల్వేలను ప్రైవేటు పరం చేయడం దేశ సంపదను ఆర్ఎస్ఎస్ కనుసన్నలలో బడా పెట్టుదారులకు లాభం చేకూర్చుడంలో 12 సంవత్సరాల బిజెపి పరిపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు .60 సంవత్సరాల కాలంలో దేశంలోని అందరి




ప్రధాన మంత్రులు చేసిన అప్పు 55 లక్షల కోట్లు అయితే మన ప్రధానమంత్రి విశ్వ గురువు ఈ 12 ఏళ్ల కాలంలోనే ఎప్పుడు మూడు రేట్లు పెంచారని అది ప్రత్యక్షంగా కార్పొరేట్ల జేబులునింపడం కోసమే వెళ్ళిందని అన్నారు దేశ ప్రజలకు మౌలిక వసతులు అదనంగా కల్పించ లేదని దేశ ప్రజల ఆర్థిక స్థితి మెరుగు పడలేదని అలాంటప్పుడు లక్షల కోట్ల చేసిన అప్పు ఏమైందో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సిఐటియు జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ మొరిగాడి చంద్రశేఖర్ ,సిపిఎం పట్టణ మండల నాయకులు వడ్డేమాన్ బాలరాజు, గనగాని మల్లేష్ ,తాళ్లపల్లి గణేష్, సంఘీ రాజు, మోరిగాడి అజయ్ ,చౌడబోయిన అంజయ్య, మిట్ట శంకరయ్య ,చెన్న రాజేష్, నాయకులు కటకం సుదర్శన్ ,కొరుటూరు ఉపేందర్, గొడుగు దాసు, రేగోటి ప్రశాంత్ ,మహిళా సంఘం నాయకులు మోరీగాడి స్వరూప, అయిలీ చంద్రకళ ,ఘనగాని భాగ్యమ్మ, మోరీగాడి అనిత ,మోరిగాడి మంజుల, ఐలి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు విన్నుతంగా గవర్నమెంట్ స్కూల్లో అడ్మిషన్స్

**దేవరకొండ,పి ఏ పల్లి మండలం ,జున్ 17(ప్రజా జ్యోతి):**

పి ఏ పల్లి మండలం లోని తిరుమలగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు విన్నుతనంగా గ్రామపంచాయతీలో అందరు సమక్షంలో లెటర్ ప్యాడ్ మీద ప్రకటన చేశారు. తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించే కుటుంబాలకు వారి యొక్క ఇంటి పన్నును తామే స్వయంగా చెల్లిస్తానని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచే బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అలా చేర్పించిన వారికి ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమం వారి కుటుంబాలకు ప్రాధాన్యత ఉంటుందని పేరుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచే విధంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అందరూ హర్షించారు. ఈ విధంగా ప్రకటించినందుకు ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు
ఎన్. రామాంజనేయులు, ఉపాధ్యాయులు వై విమల , పి. సబిత, ఎన్ .ప్రశాంతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలపారు.



# ఫోటోగ్రాఫర్ల సంక్షేమమే లక్ష్యం..

### – జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్

### పోచంపల్లిలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





భూదాన్ పోచంపల్లి, జూన్ 16 (ప్రజాజ్యోతి)

మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీ అధ్యక్షుడు దోర్నాల గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా అమలు చేయనున్న ఏకరీతి ధరల పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భోగ చంద్రశేఖర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావంతో ఫోటోగ్రాఫర్ల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. రాష్ట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమలు చేస్తున్న 'కుటుంబ భరోసా' పథకం ద్వారా సభ్యుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఇటీవల రామన్నపేటలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరికంటి మహేష్ కుటుంబానికి త్వరలో రూ.4.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేయనున్నట్లు వెల్లడించారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

నూతన అధ్యక్షుడుగా కేమ విష్ణుమూర్తి, ఉపాధ్యక్షుడు చెక్క మల్లేష్, ప్రధాన కార్యదర్శి రవ్వ నవీన్, కోశాధికారి సకినాల సిద్దేశ్వర్, సహాయ కార్యదర్శి దొడ్డమోని వంశీధర్, కార్యవర్గ సభ్యులు ఎర్వ విఘ్నేశ్వర్, వంగూరి నరేష్, తవటం ఉమాకాంత్, పోట్టపర్తిని కృష్ణ, పెద్దిరెడ్డి వెంకటేష్, బేతి నిఖిల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్ల హరి రెడ్డి, కోశాధికారి తూనిక దశరథ్, ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి, జిల్లా గౌరవ సలహాదారు వల్లంశెట్టి సతీష్, జిల్లా సలహాదారు రచ్చ వెంకటేష్, సహాయ కార్యదర్శి చింతల రామకృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి మక్తాల కృష్ణ, ఉపాధ్యక్షుడు సీత శ్రవణ్, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదిగితేనే సమాజంలో గుర్తింపు

ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించాలి

తురక కాశ సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్

తురక కాషా సర్పంచులకు రవీంద్రభారతిలో సన్మానం



సంస్థాన్ నారాయణపురం,

జూన్ 16, (ప్రజాజ్యోతి) : తురక కాశలు రాజకీయంగా ఎదగాలని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కే బడేసాబ్ పిలుపునిచ్చారు. తురక కాశలకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో బీసీ టైమ్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గెలుపొందిన తురక కాశ సర్పంచులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ కే బడేసాబ్ మాట్లాడుతూ తురక కాశ సర్పంచులను గుర్తించి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బీసీ టైమ్స్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయంగా తురక కాశలు మరింత ఎత్తుకు ఎదగాలని, అప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తురక కాషా లు ఎదగడానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. తురక కాశాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని కోరారు. సర్పంచులుగా గెలుపొందిన వారిని అభినందించారు. రాష్ట్రంలో తురక కాశలకు సంబంధించిన వంద మందికి పైగా సర్పంచులు గెలుపొందాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 మంది సర్పంచులు గెలుపొందారని తెలిపారు.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోర వైఫల్యం

### – సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 16 (ప్రజాజ్యోతి):**

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విమర్శించారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి మండల సీపీఎం కమిటీ సమావేశం కామ్రేడ్ పత్తి బిక్షపతి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన ఎండి జహంగీర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రారంభమై నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తికాలేదని, కొనుగోలు కేంద్రాల్లో సుమారు 30 శాతం ధాన్యం నిల్వ ఉండిపోయిందన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతులు ధాన్యాన్ని పలుమార్లు ఆరబెట్టాల్సిన పరిస్థితి నెలకొందని, మరోవైపు నార్లు నాటి సాగుకు సిద్ధంగా ఉన్నా పాత ధాన్యం అమ్ముడుపోక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే పోచంపల్లి పెద్దరావులపల్లి మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి, ముక్తాపూర్ రహదారి, పెండింగ్‌లో ఉన్న వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి వదిలేశారని విమర్శించారు. వెంటనే రహదారి, వంతెన నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం, విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, కలుకూరి బిక్షపతి, నోముల కృష్ణారెడ్డి, సామ జంగారెడ్డి, బోయపల్లి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమీక్ష

భువనగిరి, జూన్ 16 (ప్రజాజ్యోతి న్యూస్):

భువనగిరి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ ఐఏఎస్ మంగళవారం పరిశీలించారు. యాదగిరిగుట్టలోని హరిత హోటల్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించిన ఆమె, సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలేరు మండలం కొలనుపాకలోని సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటు ఆ ప్రాంతాన్ని మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చించారు. తదుపరి బస్వాపూర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పరిశీలించి, ప్రకృతి అందాలను వినియోగించుకుని పర్యాటకులను ఆకర్షించే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. భువనగిరి కోట వద్ద నిర్మాణంలో ఉన్న రోప్‌వే ప్రాజెక్టు పనులను కూడా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యాటక శాఖ డైరెక్టర్ రంజిత్ నాయక్, ఆర్కియాలజీ డైరెక్టర్ అర్జున్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, జిల్లా పర్యాటక శాఖ ఇన్‌చార్జి అధికారి చిలుకూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కాసుల అంజయ్య గౌడ్

## మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి, జూన్ 16 (ప్రజాజ్యోతి):**

మండల సర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. ఫోరం అధ్యక్షుడిగా జూలూరు గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మచ్చ శ్రీనివాస్ (వంకమామిడి), ఫకీర్ లత నర్సిరెడ్డి (పెద్దగూడెం), ప్రధాన కార్యదర్శిగా దుర్గం జంగయ్య యాదవ్ (దేశిముఖి), కార్యదర్శిగా యాట జంగయ్య (దోతిగూడెం), కోశాధికారిగా బొక్క మల్లారెడ్డి (శివారెడ్డిగూడెం), సహాయ కార్యదర్శిగా గోరుకంటి సువర్ణ రవీందర్ (దంతూర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి మాట్లాడుతూ, మండల అభివృద్ధి, గ్రామాల సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్‌ల ఫోరం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీమత్స్యగిరి ఆలయ కార్యనిర్వహణాధికారిగా వెంకటయ్య

**వలిగొండ జూన్ 16 (ప్రజాజ్యోతి న్యూస్):**

మండల పరిధిలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన కార్యనిర్వహణాధికారిగా కొత్తపెల్లి వెంకటయ్య మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ భక్తులకు,ప్రజలకు తగు సౌకర్యాలు కల్పిస్తామని,పూజా కైంకర్యాలు ఎల్లవేళలా నిర్వహించెటట్లు,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆయనకు ఆలయ సిబ్బంది,అర్చకులు స్వాగతం పలికి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# డిమాండ్ నోటీసుల పంపిణీపై నల్లగొండ కమిషనర్ ఆకస్మిక తనిఖీ..

## 38, 39వ డివిజన్లలో క్షేత్రస్థాయిలో పరిశీలన..

## పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు..

## నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర

**నల్గొండ టౌన్ జూన్ 16,(ప్రజా జ్యోతి ):**

మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయ వృద్ధి, పన్నుల వసూళ్ల లక్ష్యాల సాధనలో భాగంగా నల్లగొండ నగరంలోని 38, 39వ డివిజన్లలో




చేపడుతున్న డిమాండ్ నోటీసుల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర మంగళవారం ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి డిమాండ్ నోటీసుల పంపిణీ తీరును పరిశీలించిన కమిషనర్, ప్రతి ఆస్తి యజమానికి




డిమాండ్ నోటీసు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పన్ను చెల్లింపుదారులకు ఆస్తి పన్నులు, ఇతర మున్సిపల్ బకాయిల చెల్లింపుపై అవగాహన కల్పిస్తూ సకాలంలో పన్నులు చెల్లించేలా ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్ నోటీసుల పంపిణీ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని, రోజువారీ ప్రగతిని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని కమిషనర్ తెలిపారు. పన్నుల వసూళ్ల పెంపునకు అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని, బకాయిల వసూళ్లపై మరింత దృష్టి సారించాలని సూచించారు. ప్రతి వార్డు స్థాయిలో వసూళ్ల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని ఆదేశించారు. నగరాభివృద్ధి, పౌరులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనలో మున్సిపల్ ఆదాయం కీలక పాత్ర పోషిస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను వెంటనే పరిష్కరించి పన్నుల చెల్లింపుపై సానుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్ని డివిజన్లలో డిమాండ్ నోటీసుల పంపిణీ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి పన్నుల వసూళ్లలో ఆశించిన ఫలితాలు సాధించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ తనిఖీలో రెవెన్యూ అధికారి జి. శివరాం రెడ్డి, సంబంధిత వార్డు అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ డీకొని పాడిగేదెలు మృతి

**హుజూర్ నగర్ జూన్ 16 (ప్రజా జ్యోతి)**

లారీ డీకొని మూడు పాడిగేదెలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ మండలం గోపాలపురం శివారులోని రైస్ మిల్లు వద్ద కోదాడ జడ్చర్ల రహదారిపై మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ వస్తుండగా ఆకస్మాత్తుగా రహదారిపైకి పాడిగేదెలు రావడంతో లారీ డ్రైవర్ వాటిని తప్పించలేకపోయాడు. దింతో మూడు పాడిగేదెలు మృతి చెంది రహదారిపై అడ్డంగా పడ్డంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దింతో పోలీసులు వచ్చి మృతి చెందిన పాడిగేదెలను రోడ్డు పక్కకు తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ చేశారు.



# అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాసం

## -విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు పంపిణీ చేస్తున్న వార్డు కౌన్సిలర్ సావిత్రి గోవింద్

**హుజూర్ నగర్ జూన్ 16 (ప్రజా జ్యోతి)**

పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అంగన్వాడి కేంద్రం 3 నందు మంగళవారం 13 వార్డు కౌన్సిలర్ చిన్నపంగు సావిత్రి గోవిందు ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విద్యార్థులకు బ్యాగులు డ్రస్సులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 30 నెలలు నిండిన ప్రతి చిన్నారిని అందుబాటులో ఉన్న అంగన్వాడి కేంద్రానికి పంపించాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం,పిల్లలకు ప్రత్యేక ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసాన్ని అంగన్వాడి సెంటర్లో అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్. నిర్మల చిన్నపంగు ప్రవీణ్,అంగన్వాడీ టీచర్ కె. సునీత కుమారి, ఆయా ఐ. లక్ష్మి,సోము.శ్రీనివాస్ రెడ్డి, బాలింతలు, చిన్నారులు స్థానికులు పాల్గొన్నారు.



# వీధి రౌడీల్లా కొట్టుకున్న పంతుళ్ళు....!

## పాఠశాల ప్రారంభం రోజే...ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెండ్

## తుంగపాడు ఆదర్శ పాఠశాలలో ఘటన

## ఏ డి కి ఫిర్యాదు...

## ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు

**మిర్యాలగూడ, జూన్ 16, ( ప్రజాజ్యోతి ):**

విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించాల్సిన ఉపాధ్యాయులే విలువలు కోల్పోయి.. ప్రిన్సిపల్ ఛాంబర్ లో మాటల యుద్ధంతో మొదలుపెట్టి గాడి తప్పి గల్లాలు పట్టుకొని వీధి రౌడీల్ల పరస్పరం దాడికి పాల్పడి కొట్టుకున్న ఘటన జరిగింది...సీసీ కెమెరాల్లో ఘర్షణ దృశ్యాలు రికార్డు అవుతున్న అవేమి పట్టించుకోకుండా నువ్వెంత అంటే నువ్వెంత అనుకుంటూ ఘర్షణకు దిగిన నేపథ్యంలో పాఠశాల ప్రారంభం రోజే ఇద్దరు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు సస్పెండ్ కు గురైన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం, తుంగపాడు మోడల్ స్కూల్ ( పీఎం శ్రీ) లో టీజీటీ( గణితం) విజయ్ కుమార్, పీజీటీ( సివిక్స్) కోటయ్య లు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. కాగా ఈనెల 15 నుంచి స్కూల్స్, కళాశాలలుప్రారంభమయ్యాయి. దీంతో సోమవారం ఓ విద్యార్థి మోడల్ స్కూల్ లో ప్రవేశం పొందేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఎంపీసీ లేదా సీఈసీ విభాగంలో చేరాలన్న విషయమై తల్లిదండ్రులు, విద్యార్థి మధ్య చర్చ నడుస్తోంది. అయితే విద్యార్థికి గణితం రాదని సీఈసీలో చేరాలని ఓ ఉపాధ్యాయుడు విద్యార్థికి సూచించాడు. విద్యార్థుల ప్రవేశాలకోసం కు వేసిన కమిటీ నిర్ణయం మేరకు ప్రవేశాలు జరగాలని మరో ఉపాధ్యాయుడు అభ్యంతరం తెలిపారు. దీంతో ఇరువురు ఉపాధ్యాయుల మధ్య ప్రిన్సిపల్ ఛాంబర్ లోనే తీవ్ర వాగ్వివాదం జరిగి గల్లాలు పట్టుకున్నారు. ప్రిన్సిపల్ సమక్షంలోనే ఈ కొట్లాట జరగడంతో సదరు ప్రిన్సిపల్ జరిగిన సంఘటనపై పూర్తి వివరాలతో తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస చారికి వాట్సప్ ద్వారా నివేదికఎ పంపించారు. దీనిపై




తీవ్రంగా స్పందించిన తెలంగాణ మోడల్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస చారి ఘర్షణకు పాల్పడిన ఉపాధ్యాయులు కోటయ్య, విజయ్ కుమార్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలోనే వీరిద్దరి మధ్య జరిగిన ఘర్షణ మిర్యాలగూడ గ్రామీణ పోలీస్ స్టేషన్ కు చేరడంతో ఇద్దరికీ కౌన్సిలింగ్ నిర్వహించడంతో గొడవ తాత్కాలికంగా సద్దు మనిగింది. తిరిగి విద్యార్థి అడ్మిషన్ విషయంలో ఘర్షణ చోటు చేసుకోవడం గమనార్హం. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యాలయంలో ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత ప్రతిష్టకు పోయి వీధిరౌడీల్లాగా బాహబహి కి దిగటం డివిజన్ వ్యాప్తంగా చర్చ నీయంశ సమైంది. ఈ విషయమై ప్రిన్సిపాల్ ను ఫోన్ లో వివరణ కోరెందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

# డిజిటల్ యుగంలో సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

## ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్త వహించండి

## లింకులను క్లిక్ చేసేటప్పుడు జాగ్రత్త అవసరం

## విద్యార్థి దశ నుంచే డిజిటల్ పరిజ్ఞానం తప్పనిసరి

## నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ

## సైబర్ నేరాలపై ప్రత్యేక సందేశం

నాగార్జునసాగర్ జూన్ 16 ప్రజా జ్యోతి

సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందుతోందో,అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా నానాటికీ పెరిగిపోతు న్నాయి.స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచమంతా మన గుప్పిట్లోనే ఉన్నట్లు భావిస్తున్న తరుణంలో,చిన్న పొరపాటుతో సర్వస్వం కోల్పోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయి.చదువుకున్న వారితో పాటు సామాన్యులు కూడా ఈ సైబర్ కేటుగాళ్ల వలలో పడి ఆర్థికంగా, మానసికంగా నష్టపోతుండటం ఆందోళన కలిగిస్తోంది,ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో మోసాలకు తెరతీస్తున్నారు. మీ పేరుతో డ్రగ్స్ లేదా నిషేధిత వస్తువులు ఉన్న పార్సిల్ దొరికిందని భయపెట్టి డబ్బులు గుంజడం,భారీ డిస్కౌంట్లు,లాటరీలు తగిలాయంటూ వచ్చే నకిలీ లింకులు,తక్కువ వడ్డీకే లోన్లు ఇస్తామంటూ ఫోన్‌లోని డేటాను దొంగిలించి వేధించడం,ఈ రోజుల్లో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు కంప్యూటర్ విద్యతో పాటు, ఇంటర్నెట్‌ను సురక్షితంగా ఎలా వాడాలో నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తెలంగాణ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులను సాంకేతికంగా ముందంజలో ఉంచుతున్నప్పటికీ, ఆన్లైన్ మోసాల పట్ల ప్రత్యేక భద్రత అవసరం,

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.. పట్టణ ఎస్ఐ సతీష్

సైబర్ భద్రతపై కూడా యువత ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలి,నాగార్జున సాగర్ పట్టణ ఎస్ఐ సతీష్,బ్యాంక్ అధికారులు ఎప్పుడూ ఫోన్ చేసి ఓటీపీలు అడగరు,వాట్సాప్, టెలిగ్రామ్‌లలో వచ్చే ఉచిత ఆఫర్ల లింకులను ఓపెన్ చేయకపోవడమే మంచిది. ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లకు టూ-స్టెప్ వెరిఫికేషన్ ఆన్ చేసి పెట్టుకోవాలి,ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ గానీ,లేదా,షషష.ఎఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఱ.ఱఅ,వెబ్‌సైట్‌లో గానీ వెంటనే ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సూచిస్తున్నారు. అలాగే టెక్నాలజీని వాడుకుందాం,కానీ అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేద్దాం.అని నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ప్రత్యేక సందేశాన్ని అందించారు.



# రైతుబిడ్డ డాక్టరేట్

## పేదరికంపై గెలిచిన పట్టుదల

**పెన్ పహాడ్ జూన్ 16(ప్రజా జ్యోతి):**

నిరుపేద వ్యవసాయ కుటుంబం నుండి రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద వ్యవసాయ కుటుంబం. నలుగురు అక్కాచెల్లెళ్ల బాధ్యత. చదువుకోవడానికి సవాలక్ష ఆర్థిక ఇబ్బందులు. ఇలాంటి ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా,పట్టు వదలకుండా శ్రమించి గణితశాస్త్రంలో అత్యున్నతమైన పీహెచ్‌డీ సాధించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన బందు ఉప్పలయ్య. ఒక సాధారణ పల్లెటూరి బాలుడి నుండి 'డాక్టర్ బందు ఉప్పలయ్య'గా ఆయన ఎదిగిన తీరు నేటి యువతకు ఎంతో ఆదర్శంగా నిలుస్తోంది.కష్టాల కోటను దాటి..పెన్‌పహాడ్ మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన బందు సత్యమయ్య, లింగమ్మలది సాధారణ రైతు కుటుంబం. అయినా కొడుకును ఉన్నత విద్యావంతుడిని చేయాలనేది ఆ తల్లిదండ్రుల ఆశ. సొంత ఊరిలోనే ప్రాథమిక విద్య, పెన్‌పహాడ్ జడ్.పి.హెచ్.ఎస్ లో ప్రభుత్వ చదువు చదివిన ఉప్పలయ్య సూర్యాపేటలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి, గణితంపై ఉన్న ఇష్టంతో వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీ సీటు సాధించారు.లక్ష్యం వైపు అడుగులు..పీహెచ్‌డీ రీసెర్చ్ అంటే ఎంతో ఓపిక, త్యాగంతో కూడుకున్న పని. ఎన్నో రాత్రిళ్లు నిద్రలేకుండా, మరెన్నో వైఫల్యాలను తట్టుకుంటూ ఉప్పలయ్య తన పరిశోధనను సాగించారు. తండ్రి పడే కష్టం, తల్లి చూపించే ప్రేమ, నలుగురు సోదరీమణుల నమ్మకాన్ని గుండెల్లో నింపుకొని పగలు, రాత్రి కష్టపడ్డారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఆయన భార్య స్వాతి అందించిన సహకారం, ప్రోత్సాహం ఉప్పలయ్యకు కొండంత అండగా నిలిచాయి. కుటుంబ బాధ్యతలను పంచుకుంటూ, ఆయన లక్ష్య సాధనలో ఆమె నిరంతరం తోడుగా నిలిచారు. చివరకు భార్య, కుటుంబ సభ్యుల మద్దతుతో తన కఠోర శ్రమను జోడించి మ్యాథమెటిక్స్‌లో డాక్టరేట్ సొంతం చేసుకుని, తన కలను నిజం చేసుకున్నారు.ఒక సాధారణ రైతు బిడ్డ ఈ స్థాయికి చేరడంతో మహమ్మదాపురం గ్రామం నేడు గర్వంతో ఉప్పొంగిపోతోంది. "మన ఊరి బిడ్డ డాక్టరేట్ సాధించాడు" అంటూ గ్రామస్తుల సంతోషం. పేదరికం చదువుకు అడ్డంకి కాదని, సంకల్పం ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని నిరూపించిన డాక్టర్ బందు ఉప్పలయ్య ప్రయాణం, ప్రతి గ్రామీణ విద్యార్థికి ఒక నిలువెత్తు స్ఫూర్తిని అందించింది



# కుల సంక్షేమానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలి

## పెఱిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు కార్పొరేషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ నేతలు..





**కోదాడ రూరల్ జూన్ 16 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన శ్రీ దొంగరి వెంకటేశ్వర్లు (డీవీ) ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పెరిక కుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం చైర్మన్ కార్యాలయంలో వారు శ్రీ దొంగరి వెంకటేశ్వర్లు ని కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కుల సంఘం ప్రతినిధులు చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సమావేశం అనంతరం పెరిక కుల అభివృద్ధి, సంక్షేమం, విద్యా రంగంలో వెనుకబడిన వారికి అందించాల్సిన ప్రోత్సాహం, సమాజంలో సామాజిక పురోగతికి సంబంధించిన పలు కీలక అంశాలపై చైర్మన్‌తో సుదీర్ఘంగా చర్చించారు. కార్పొరేషన్ ద్వారా జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.?అనంతరం చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు (డీవీ) మాట్లాడుతూ,పెరిక కుల సమాజ శ్రేయస్సు కోసం, ఆర్థిక, సామాజిక ఎదుగుదల కోసం ప్రతి ఒక్కరూ రాజకీయాలకతీతంగా ఐక్యంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. రెండు రాష్ట్రాల్లోని కుల బాంధవుల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఎంతో ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య నాయకులు, ప్రతినిధులు మరియు స్థానిక కుల పెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ ఉపాధ్యక్షులుగా సోమ నరసింహ



**నల్లగొండ, జూన్ 16,(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ ఉపాధ్యక్షులుగా నల్లగొండ జిల్లా చెందిన బిజెపి నాయకులు సోమా నరసింహను నియమిస్తూమహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యాలయంలో నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సోమనరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను పొలిటికల్ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమించిన

రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు అందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మన్ , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి రాచమల్ల వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యులు తేలుకుంట్ల జానయ్య నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్ లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. కాగా సోమనరసింహ నియామకం పట్ల పలువురు ఆర్యవైశ్య నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్.. కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు

**ఇంటర్నెట్ డెస్క్:**

ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందిం చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అశ్వినీ కుమార్ అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ కార్డు కేవలం ఐడీ ప్రూఫ్‌గా మాత్రమే వినియోగమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. పౌరసత్వం, స్థానికత, నివాస ధ్రువీకరణ పత్రంగా ఆధార్ వినియోగం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని అభ్యర్థించారు. కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులో డేట్ ఆఫ్ బర్త్‌కు ధ్రువీకరణగా ఆధార్ వినియోగం ఆధార్ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం చెల్లదని అన్నారు.ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉప్పటికీ దుర్వినియోగం అవుతోందని అన్నారు. వయసు ధ్రువీకరణ, పౌరసత్వం, స్థానికత, స్కూలు అడ్మిషన్లు, ఆస్తుల కొనుగోళ్లు, బర్త్ సర్టిఫికేట్‌కు దరఖాస్తు వంటి సందర్భాల్లో ఆధార్ దుర్వినియోగం అవుతోందని ఆరోపించారు. దీనికి తోడుకు కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫార్మ్-6లో కూడా పుట్టిన రోజు ధ్రువీకరణ, నివాసధ్రువీకరణ పత్రంగా దుర్వినియోగం అవుతోందని అన్నారు. కాబట్టి, ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పేర్కొంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# టెలిగ్రామ్‌పై నిషేధం నిరర్థకం.. సైబర్ సెక్యూరిటీ రీసెర్చర్ నిసర్గ అధికారి

**ఇంటర్నెట్ డెస్క్:**

నీట్ పరీక్ష ముగిసేవరకూ టెలిగ్రామ్‌ను ఎవరూ వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక నిషేధం విధించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సూచనల మేరకు పేపర్ లీక్ రిస్క్‌ను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ చర్యతో ప్రయోజనం ఉండదని సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు నిసర్గ అధికారి ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. సీబీఎస్ఈ ప్రశ్నపత్రాల మూల్యాంకనానికి ఉద్దేశించిన ఓఎస్ఎమ్ పోర్టల్‌లో భద్రతా లోపాలను గుర్తించిన నిసర్గ సంచలనానికి తెరతీసిన విషయం తెలిసిందే. నిసర్గ ప్రతిభను గుర్తిస్తూ ఐఐటీ కాన్పూర్ అతడికి సీఐ3హబ్‌లో పరిశోధకుడిగా ఛాన్స్ కూడా ఇచ్చింది.టెలిగ్రామ్‌పై కేంద్రం తాత్కాలిక నిషేధం నేపథ్యంలో నిసర్గ ఎక్స్ వేదికగా స్పందించారు. పేపర్ లీక్‌లను అడ్డుకోలేని పరిస్థితి చివరకు టెలిగ్రామ్‌ను బ్యాన్ చేసే స్థితికి దారి తీసిందని వ్యాఖ్యానించారు. టెలిగ్రామ్‌పై నిషేధం అసాధ్యమని తేల్చి చెప్పారు. ప్రాక్సీలు, ఇతర సాధనాల ద్వారా ప్రభుత్వ నిషేధాలను అధిగమించే విధంగా టెలిగ్రామ్ నిర్మాణం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో అసలు టెలిగ్రామ్ లాంటి మెసేజింగ్ యాప్‌లపై నిషేధం సాధ్యమేనా? అన్న చర్చ మొదలైంది.

# రాహుల్ ఓ పెద్ద జోక్, రాజకీయ పరిపక్వత లేదు.. డీఎంకే విమర్శల దాడి

**చెన్నై:**

లోక్‌సభలో విపక్ష నేత, తమిళనాడులో తమ మాజీ భాగస్వామి రాహుల్ గాంధీ  పై డీఎంకే (ఐవీఖ) ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాహుల్ గాంధీ ఒక పెద్ద జోక్ అంటూ విమర్శించింది. విపక్షాల ఐక్యతను ఆయన దెబ్బతీశారని ఆరోపించింది. అటు ఇండియా కూటమిలో, ఇటు తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రవర్తనను ప్రశ్నించింది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీఎంకేతో పొత్తుకు కాంగ్రెస్ పార్టీ ఉద్వాసన చెప్పి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు మద్దతు తెలపడంపై డీఎంకే ఐటీ విభాగం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శలు గుప్పించింది.